# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

https: epaper.
prabhathasamacharam.com

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 29 ఏప్రిల్ 2026 | ■ 10 పేజీలు




8

## పరీక్షల్లో ఫెయిలైతే నిరాశ వద్దు

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ■ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన జిల్లా కలెక్టర్

■ సోఫీనగర్ కేజీబీవీలో అనుత్తీర్ణులైన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిర సందర్శన



7లో

# అడవే వీరి జీవనాధారం

'ఆదివాసీల కష్టార్జితం'

■ వేసవిలో అడవి బిడ్డల ఉపాధి ■ వ్యవసాయ పనులు లేని వేళ అటవీ ఉత్పత్తుల సేకరణలో నిమగ్నం ■ తెల్లవారుజాము నుంచే కుటుంబాలతో అడవి బాట

■ ఇప్పపూలు, జీడి గింజల సేకరణతో ఉపాధి ■ కానీ మార్కెట్‌లో ఆశించిన డిమాండ్ లేదు ■ శ్రమకు తగిన ప్రతిఫలం లేక నిరాశలో ఆదివాసీలు..

నిప్పులు చెరిగే వేసవి ఎండలు సాధారణ ప్రజలను ఇళ్లకే పరిమితం చేస్తుంటే, అడవి బిడ్డలైన ఆదివాసీలకు మాత్రం ఇదే జీవనోపాధి కాలం. వ్యవసాయ పనులు లేని ఈ ఖాళీ సమయంలో, తమ ఆకలిని తీర్చే అడవి తల్లిని నమ్ముకుని కుటుంబమంతా తెల్లవారుజామునే అడవి బాట పడుతున్నారు. అడవిలో ముళ్ల పొదలు, మండుటెండలను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి చెమటోడ్చి, ఇప్పపూలు, జీడి గింజలు, ఇతర అటవీ ఉత్పత్తులను సేకరించడం వారి దినచర్య. అయితే, తమ శ్రమను నమ్ముకొని ఎంతో ఆశగా సేకరించిన ఆ అటవీ సంపదకు మార్కెట్‌లో కనీస ధర లభించకపోవడంతో ఆ ఆదివాసీల ఆశలు అడియాసలవుతున్నాయి. అడవిలో పడే కష్టంతో పోల్చుకుంటే మార్కెట్‌లో దక్కుతున్న ప్రతిఫలం అత్యల్పంగా ఉండటంతో, కష్టార్జితం వృథా అవుతుందనే ఆవేదన అడవి బిడ్డల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోంది.



10

## ప్రజా సంక్షేమం, వసతుల కల్పనలో దూకుడు

■ అభివృద్ధి బాటలో భీమారం..

■ రూ.4.40 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన

■ ప్రజా సంక్షేమానికే ప్రభుత్వ ప్రాధాన్యత

■ కార్మిశాఖ మంత్రి గడ్డం వివేకానంద

■ ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధిపై దృష్టి

■ మారుమూల గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధుల కేటాయింపు

■ జిల్లా కలెక్టర్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4 కోట్ల 40 లక్షల రూపాయలతో గెర్రెగూడెం నుండి నర్సింగాపూర్ మీదుగా కాజిపల్లి వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.



2

## ప్రతీ ప్రయాణం సురక్షితంగా ఉండాలి

■ కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ నితికా పంత్ ■ కెరమెరిలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ

■ ప్రమాదాల నివారణకు అందరూ బాధ్యత వహించాలి ■ ఆగర్వాడా గ్రామంలో హెల్మెట్ల పంపిణీ..

ప్రతీ ప్రయాణం సురక్షితం కావాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. మంగళవారం కెరమెరి మండలం ఆగర్‌వాడా గ్రామంలో అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, గ్రామస్థుల సహకారంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సైందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ సర్పం చ్‌లు, గ్రామస్తుల చొరవతో గ్రామంలో 100 హెల్మెట్లు పంపిణీ చేయాలని సంకల్పం తీసుకోవడం అభినందనీయ మన్నారు. ప్రతి ద్విచక్ర వవాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

5

క్షణాల్లో అగ్నికి ఆహుతైన

## ద్విచక్ర వాహనాలు

ఆదిలాబాద్ పట్టణంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. ఖానాపూర్ కాలనీలో చెట్టు కింద ప్రశాంతంగా పార్క్ చేసిన బైకులు, క్షణాల్లో అగ్నికి ఆహుతయ్యాయి. షార్ట్ సర్క్యూట్‌తో ఒక వాహనంలో మొదలైన మంటలు, పక్కనే ఉన్న మిగిలిన వాహనాలకు సైతం వ్యాపించడంతో నాలుగు ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. స్థానికులు మంటలను ఆర్పేందుకు చేసిన తీవ్ర ప్రయత్నాలు ఫలించలేదు. కళ్లెదుటే వాహనాలు కాలిపోతుంటే యజమానులు నిస్సహాయంగా చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ప్రమాదంతో వాహన యజమానులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది.



## సింగరేణి ఏరియా స్టోర్‌లో బ్యాటరీల చోరీ

ఆదిలాబాద్ జిల్లాలో

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

◆ కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు ◆ కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న ఆందోళనల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం స్పష్టతనిచ్చింది. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మి ప్రజలు అనవసరంగా భయాందోళనకు గురికావద్దన్నారు. జిల్లాలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా భరోసా ఇచ్చారు. రవాణాలో ఎటువంటి అంతరాయం లేదని స్పష్టం చేసిన కలెక్టర్, కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

వివరాలు 6లో



# ప్రతీ ప్రయాణం సురక్షితంగా ఉండాలి







- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్
- కెరమెరిలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ
- ప్రమాదాల నివారణకు అందరూ బాధ్యత వహించాలి
- ఆగర్వాడా గ్రామంలో హెల్మెట్ల పంపిణీ, రోడ్డు భద్రతపై గ్రామస్తులకు అవగాహన..

**కెరమెరి, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ప్రతీ ప్రయాణం సురక్షితం కావాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. మంగళవారం కెరమెరి మండలం ఆగంవాడా గ్రామంలో అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, గ్రామస్థుల సహకారంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సైందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌లు, గ్రామస్తుల చొరవతో గ్రామంలో 100 హెల్మెట్లు పంపిణీ చేయాలని సంకల్పం తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి ద్విచక్ర వవాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. చిన్న పిల్లలు ప్రయాణించే సమయంలో కాకుండా హెల్మెట్ ధరింపజేయాలని ఎస్పీ సూచించారు. వాహనంపై వెనక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరంచడం అత్యంత అవసరమని తెలిపారు. వ్యక్తిగత భద్రతా జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివార ణకు తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాంగ్‌రూట్లలో వాహనదారులు ప్రయాణించి ఆపద కొనితెచ్చుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కుటుంబానికి ఇబ్బందులు కలిగేలా ప్రయాణిలు చేయవద్దని ఎప్పీ చెప్పారు. ఒకరు చేసిన తప్పు వద్ద ప్రమాదాల్లో గాయపడి, మృతి చెందిన సమయంలో చాలా కుటుంబాలు అవస్థలు పడాల్సిన పరి స్థతులు సైతం చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ప్రజలు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్పీ కోరారు. అనంతరం గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటిస్తామని, ప్రమాదా లను నివారిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో గ్రామస్తుల బైక్ ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై మధుకర్, సర్పంచ్ రోజాసోనాజీ తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన కార్మికులకు నివాళి.. బ్రతికున్న వారి హక్కుల కోసం పోరాటం




**జన్నారం, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** "చనిపోయిన కార్మికులను స్మరించుకుందాం.. బ్రతికున్న కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం" అనే నినాదంతో మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవ (ఏప్రిల్ 28) ముందస్తు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య మాట్లాడుతూ, గల్ఫ్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సభలో గల్ఫ్ కార్మికుల సమస్యలపై పలు కీలక డిమాండ్లను సమితి ప్రతినిధులు లేవనెత్తారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గల్ఫ్ దేశాల్లో మరణించిన సుమారు 1900 మంది కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి. మరణించిన వారికి ప్రకటించిన రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను పెండింగ్‌లో ఉన్న కుటుంబాలకు వెంటనే చెల్లించాలి. 2023 డిసెంబర్‌కు ముందు చనిపోయిన వారిని కూడా పరిగణనలోకి తీసుకుని సాయం అందించాలి. గల్ఫ్ నుండి తిరిగి వచ్చిన వలస కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక లోన్లు మంజూరు చేయాలి. ఆర్థిక భరోసా కల్పించి వారిని ఆదుకోవాలి, గల్ఫ్ దేశాల నుండి ఏటా 15 వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం ప్రభుత్వానికి అందుతున్నా, వారి సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరుగుతోంది. వెంటనే 'గల్ఫ్ బోర్డు' ఏర్పాటు చేయాలి, ఎన్నారై పాలసీని తీసుకురావాలి తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా 'తెలంగాణ ప్రవాస దివాస్'ను నిర్వహించాలి. ప్రతి గల్ఫ్ కార్మికునికి ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించాలి. ముంబయి తరహాలో హైదరాబాద్‌లో కూడా 'విదేశ్ భవన్'ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల పాస్‌పోర్ట్ ఆఫీస్, ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్ ఆఫీస్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ కార్యాలయాలు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. 38 ఏళ్ల నాటి పాత చట్టాన్ని రద్దు చేసి, ఆధునిక అవసరాలకు తగ్గట్లుగా 2021 ఎమిగ్రేషన్ చట్టాన్ని తేవాలి. ఎన్నారైలకు ప్రాక్సీ లేదా ఆన్‌లైన్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి. జైళ్లలో మగ్గుతున్న భారతీయులకు న్యాయసహాయం అందించి స్వదేశానికి రప్పించాలి. గల్ఫ్ ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు మా సమస్యలను పట్టించుకోవడం లేదు. గల్ఫ్ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు కొనసాగితే, రాబోయే రోజుల్లో ప్రతి గల్ఫ్ కార్మికుడిని ఏకం చేసి, రాజకీయంగా కూడా బలమైన శక్తిగా ఎదుగుతాం.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సేపురి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి, పెరుగు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి పాలాజీ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసెట్టి తిరుపతి, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ హస్సన్, జన్నారం మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి, ప్రధాన కార్యదర్శి దుమ్మల్ల ఏల్లయ్య, సత్తయ్య మరియు వివిధ గ్రామాల గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.



## ఎండల తీవ్రతలో చల్లని ఉపశమనం

**జన్నారం, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. ఎండ వేడిమికి తట్టుకోలేక దాహంతో ఇబ్బంది పడుతున్న వారికి, పీసీఆర్ పూర్ణచంద్రావు ఫౌండేషన్ చల్లని ఉపశమనాన్ని అందిస్తోంది. జన్నారం మండల కేంద్రంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ ఫౌండేషన్ స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జన్నారం మండలంలో గత నాలుగు వారాలుగా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ముఖ్యంగా వారసంత (సంత) కోసం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు, వాహనదారులు, కూలీలు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఫౌండేషన్ సభ్యులు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ, "ఎండలు మండుతుండటంతో బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రజల అవసరాలను గుర్తించి గత నాలుగు వారాలుగా ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా మజ్జిగ పంపిణీ చేస్తున్నాం. నిరుపేదలకు, సామాన్యులకు చిన్నదైనా సరే, ఇలాంటి సేవ చేయడం మాకు తృప్తినిస్తోందని తెలిపారు. ఎండ తీవ్రత ఉన్నంత వరకు ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్వార్ అలీ ఖాన్, నోముల రాజ్‌కుమార్, రాజేష్, హరీష్, మల్లేష్‌లతో పాటు పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా.. చదువుకు దగ్గరగా ఉండాలి




- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం అందరి బాధ్యత
- '99 రోజుల యాక్షన్ ప్లాన్'లో భాగంగా అవగాహన

**ఆదిలాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** బాలల రక్షణ, వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణ, ఎలోప్‌మెంట్, డ్రగ్స్ నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత "డ్రగ్స్‌కు దూరంగా - చదువుకు దగ్గరగా" ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటుందని, ఇలాంటి అనర్థాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, కేసుల బారిన పడకుండా పాఠశాలల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలల కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ సింగ్ రాథోడ్, ప్రిన్సిపల్ లలిత, ఇతర అధికారులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్, పంచాయతీ, మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో, చేతి పంపులు, బోర్లు, పైప్‌లైన్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, మిషన్ భగీరథ నీరు అందని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. ఉపాధి హామీ కార్మికు లకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

# రైతు బజార్లలో దళారుల ప్రమేయం ఉండకూడదు

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- కేవలం అసలైన రైతులకే స్టాళ్లు కేటాయించాలి
- డిజిటల్ తూకాలు, ధరల పట్టికల ప్రదర్శన తప్పనిసరి





**ఆదిలాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** జిల్లాలోని రైతు బజార్‌లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, కేవలం అసలైన రైతులు మాత్రమే తమ ఉత్పత్తులను విక్రయించేలా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యానవన, మార్కెటింగ్ శాఖ అధికారులతో రైతు బజార్ నిర్వహణపై ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైతు బజార్లలో దళారులు చొరబడకుండా నిరంతరం నిఘా ఉంచాలని, కేవలం గుర్తింపు పొందిన రైతులకే స్టాళ్లు కేటాయించాలని సూచించారు. బహిరంగ మార్కెట్ ధరల కంటే రైతు బజార్లలో ధరలు తక్కువగా ఉండేలా చూడాలని, ప్రతిరోజూ నిర్ణయించిన ధరల పట్టికను వినియోగదారులకు కనిపించే విధంగా బోర్డులపై ప్రదర్శించాలని ఆదేశించారు. తూకాల్లో ఎలాంటి మోసాలు జరగకుండా అన్ని స్టాళ్లలో తప్పనిసరిగా డిజిటల్ తూకపు యంత్రాలనే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రైతు బజార్లకు వచ్చే రైతులకు, కొనుగోలుదారులకు ఇబ్బంది కలగకుండా షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రైతు బజార్ల ద్వారా అటు రైతులకు ఆర్థిక లాభం, ఇటు సామాన్యులకు ఉపశమనం కలగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానన్, ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, రైతు బజార్ ఎస్టేట్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులకు రెండు
# పడక గదుల ఇండ్లు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు
# రెండు పడక గదుల ఇండ్లు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. అనంతరం మన కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి కార్యాలయ రికార్డులు, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** రాష్ట్ర స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబర్చడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ కెహరిత వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో జిల్లాలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 25 నుంచి 27 వరకు భువనగిరి జిల్లా మోతుకూర్ మండలంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించడం అభినందనీయమనారు. షూటింగ్ బాల్ రాష్ట్ర ప్రతినిధులు సైనీ రవికుమార్, సోమశేఖర్, హరిచరణ్, డీఎస్ఓ షేక్, పుట్‌బాల్ కోచ్ రవి, ఖేలో ఇండియా కోచ్ రాకేశ్, పీడీ లక్ష్మిలు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి




**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాములు**

**మంచిర్యాల, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీనేజ్ ప్రెగ్నెన్సీ, ఎల్లోప్ మెంట్ కేసెస్ పై అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత, రక్షణ వారాన్ని మే 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కౌమార దశలో పిల్లలు ఏర్పడే మార్పులపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, టీనేజ్ ప్రెగ్నెన్సీ, ఎల్లోప్ మెంట్ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు ప్రక్రియ చేసుకోవాలి



**నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** జిల్లా ప్రజలు జనగణన-2027లో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ నమోదు ప్రక్రియను తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన-2027, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జనగణన దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, జనాభా గణాంకాల ఆధారంగానే ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ విధానాలను రూపొందిస్తాయని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొని సరైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో "ఇండ్ల జాబితా, ఇండ్ల గణన" కార్యక్రమాన్ని చేపట్టి, మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. రెండో దశ జనాభా గణనను 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో ప్రజలకు "సెల్ఫ్ ఎన్యుమరేషన్" సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకుపోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలు సహా మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. నమోదు పూర్తైన అనంతరం లభించే 11 అంకెల ఐడీని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వీయ నమోదు పూర్తి చేసిన కుటుంబాలు మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు చూపిస్తే సరిపోతుందని, దీంతో గణన ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సీపీఓ జీవరత్నం, డీపీఆర్వో విష్ణువర్ధన్ పాల్గొన్నారు.




## విద్యార్థులకు నాణ్యమైన
# విద్యా బోధన అందించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలోని రేగులగూడ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలు, మెనూ అమలు సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి



ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం): జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ శాఖ, సహకార శాఖ, పౌర సరఫరాల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా సహకార శాఖ అధికారి మనోహర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజితతో కలిసి అదనపు కలెక్టర్ డేవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో 14 కొనుగోలు కేంద్రాలు, సహకార శాఖ ఆధ్వర్యంలో 19 కొనుగోల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాసంగి వరి ధాన్యం క్వింటాలుకు రూ. 2369 మద్దతు ధర, సన్నరకం వరి ధాన్యంకు రూ. 500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలు విశాల ప్రవేశంలో ఉండేలా కొనుగలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వెలుతురు, టార్పాలిన్ కవర్లు, గన్నీబ్యాగులు అందుబాటులో ఉండేలా సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వరి ధాన్యం కోతలు మొదలైందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తిగా ఓపీఎంఎస్ విధానంలో ఉంటుంద న్నారు. రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించి మద్దతు ధర పొందాలే అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మనోహర్, సెర్ప్, సహకార అధికారులు, సెంటర్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



### హోటళ్లు, రెస్టారెంట్ల

## యజమానులకు హెచ్చరిక

ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వేసవిలో అగ్ని ప్రమాదాల నేపథ్యంలో, హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ భీమయ్య హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు హోటళ్లలో నిర్వహించిన అవగాహన సదస్సులో, వంటగదుల్లో గ్యాస్ లీకేజీలు, విద్యుత్ వైరింగ్ తనిఖీలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల లభ్యత, సిబ్బందికి వాటి వాడకంపై అవగాహన, అత్యవసర నిర్గమన ద్వారాలు ఖాళీగా ఉంచడం వంటి అంశాలపై సూచనలు చేశారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

### ముగ్గురిపై కేసు నమోదు

రెబ్బెన, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం): కొమరంభీం జిల్లా, రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన 175 కిలోల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 4,37,500. వ్యవసాయ శాఖ అధికారి డి. దిలీప్‌కుమార్ ఫిర్యాదు మేంకు సిఐ సంజయ్ నేతృత్వంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. కొమురవెల్లికి చెందిన గజ్జెల సూర్యకాంత్, జక్కులపల్లికి చెందిన ధోని రాజేష్, కొమురవెల్లికి చెందిన కొల్లూరి సాయికిరణ్ అనే ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుండి నిషేధిత విత్తనాలను తెచ్చి, అధిక దిగుబడి వస్తుందని రైతులను మోసం చేస్తూ విక్రయిస్తున్నట్లు తెలిసింది. ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతారని సిఐ తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు

### ఈ నెల 30న ఇంటర్వ్యూలు

### క్యాతనపల్లి మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు అవకాశం

### అవసరమైన ధ్రువపత్రాలతో సకాలంలో హాజరు కావాలని అధికారుల సూచన

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28 (ప్రభాత సమాచారం): 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ముఖ్య గమనికను జారీ చేసింది. దరఖాస్తుదారులకు బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. గురువారం, ఏప్రిల్ 30, 2026న క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూ ప్రక్రియ కొనసాగుతుంది. రుణాలు కోరుతూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ విద్యా, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల అసలు ప్రతులు వెంట ఉంచుకోవాలి. వీటితో పాటు ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను తప్పనిసరిగా తీసుకురావాలి. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత సమయానికి హాజరై ఇంటర్వ్యూను పూర్తి చేసుకోవాలని మున్సిపల్ అధికారులు కోరారు.

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు



ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం): జిల్లాలో వేసవిలో తాగునీటికి ఇబ్బందు లు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి జూమ్ మీటింగ్ ద్వారా ఎంపీడీవోలు, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో చేతి పంపులు, బోర్‌వెల్లు చెడిపోతే మరమ్మతులు చేయాలన్నారు. పైపు లైన్ మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. మారుమూల గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందని సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని అన్నారు. గ్రామాలలో చేతి పంపులు ఎండిపోతే ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బావులు, వ్యవసాయ పంపు సెట్లను గుర్తించి యజమానులతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తాగునీటికి ఇబ్బందులు ఉన్న గ్రామాల్లో పంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటిని సరఫరా చేసి వాటి వివరాలను లాక్ బుక్‌లో నమోదు నమోదు చేయాలని చెప్పారు. తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాలు పగలు పూట కూడా వెలుగుతున్నాయని వెంటనే ఆన్‌ఆఫ్ స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ కార్యక్రమంను వంద శాతం పూర్తి అయ్యేలా పంచాయతీ కార్యదర్శులు బీఎల్‌వోలకు సహకరించాలని తెలిపారు. జనాభా గణనలో భాగంగా స్వీయ గణన ప్రక్రియపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. స్వీయ గణన చేసుకునేలా ప్రజలకు అవగాహన పర్చాలన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాలలో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ శాఖ చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకునేలా వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో దత్తారావు, మిషన్ భగీరథ ఈఈ సిద్దిక్, ఈఈ రాకేష్, డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విన్యాసం.. గిన్నిస్ పుస్తకంలో ప్రతిభ



నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం): హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏప్రిల్ 26, 2026న నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా నుండి చిరంజీవి మాస్టర్ శిక్షణలో హర్షిత్, తన్వి శ్రేష్ఠ, శ్రీహాస్ కృపాల్, శైలజ, మణితేజ, శేషాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే వంశీ మాస్టర్ శిక్షణలో చరణ్ తేజ్, హాస్య, గాయత్రి, భువనేశ్వరి, ఆదిత్య కృష్ణ, జోయా, జోహా పాల్గొన్నారు. విద్యార్థులు సమిష్టిగా కరాటే విన్యాసాలు ప్రదర్శించి గిన్నిస్ బుక్ కార్యక్రమంలో తమ ప్రతిభను చాటుకున్నారు. నిర్మల్ జిల్లా ప్రాంతం క్రీడా రంగంలో మరో మైలురాయిని చేరుకుంది. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులను నిర్మల్ జిల్లా స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ అభినందించింది.



### మాజీ ఎంపీ సోయం బాపూరావు

## జన్మదిన వేడుకలు

బోథ్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం): ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ సోయం బాబురావు జన్మదిన వేడుకలు అదిలాబాదులో నాయన సగరంలో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు హాజరై శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ,తో పాటు బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ చట్ల ఉమేష్, తో పాటు పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ ఎంపీని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

## ఆమ్ ఆద్మీ పార్టీ నిరసన

నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం): ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు పార్టీని మారడంపై మంగళవారం నిర్మల్‌లో రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పార్టీ మారిన ఎంపీల పోస్టర్లతో వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆదరణతో గెలుపొంది రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీ మారిన ఎంపీలకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# సమన్వయంతో చర్యలు తీసుకోవాలి

**అధికారులకు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఆదేశం**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** జిల్లాలో వేసవికాలంలో త్రాగు నీటి కొరత లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జూమ్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో చేతి పంపులు, బోర్వెల్లు, పైప్లైన్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు అందని మారుమూల గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే గ్రామ పంచాయతీ ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. చేతి పంపులు ఎండిపోతే వ్యవసాయ బావులు, పంపుసెట్లను గుర్తించి యజమానులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందేలా అధికారులు కృషి చేయాలని, నీటి సరఫరా వివరాలను లాగ్బుక్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, బీఎల్ఓలకు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని సూచించారు.జనాభా గణనలో భాగంగా స్వీయ గణన ప్రక్రియపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ దత్తారావు, మిషన్ భగీరథ ఈఈ సిద్దిక్, గ్రేడ్ ఈఈ రాకేష్, డీఎల్పీవో ఉమర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వైద్యం సక్రమంగా అందాలి

**ఖానాపూర్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** నిరుపేదలకు వైద్యం సక్రమంగా అందించి రోగులకు సేవ చేయాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ అన్నారు. మంగళవారం గాంధీ నగర్లో గల బస్తీ దవాఖానను సందర్శించి, ఆమె రోగులకు ఉన్నటువంటి సౌకర్యాలను, మందులను పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులకు సరైన వైద్యం అందుతుందానని అడిగి తెలుసుకున్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** దిలావర్పూర్ మండలంలోని ప్రసిద్ధ దేవాలయం కాల్వ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 29 బుధ, గురువారంలలో జరగబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వానపత్రికను మాజీ డీసీసీ అధ్యక్షులు, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుచాడి శ్రీహరి రావుకు ఆలయ ధర్మకర్తల మండలి అందజేయడం జరిగింది. కాల్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంగూర్ మహేందర్, ధర్మకర్తలు పుదరి శివ ఇతర ధర్మకర్తలు పాల్గొన్నారు.



## వంద మందికి తగ్గకుండా ఉపాధి కల్పించాలి

### ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

**బెజ్జూర్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ప్రతి గ్రామములో 100 మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని అందుగుల గూడా తెలుగు పల్లి గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ ప్రతి గ్రామ పంచాయతీలో 100 మంది కూలీలకు తగ్గకుండా పని కల్పించేటట్లు చూడాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది కూలీలకు పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అందుగుల కూడా సర్పంచ్ లక్ష్మి టిఏలు మురళి, ధర్మయ్య, కార్యదర్శులు వెంకట్రావు, ధర్మయ్య కంప్యూటర్ ఆపరేటర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదం.. నాలుగు బైకులు దగ్ధం



**ఆదిలాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ కాలనీలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుని నాలుగు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక బైక్లో మంటలు చెలరేగి, పక్కనే నిలిపి ఉంచిన ఇతర బైకులకు కూడా వ్యాపించడంతో ఈ ఘటన జరిగింది. ఖానాపూర్ కాలనీలోని అక్సా మసీదు సమీపంలో చెట్టు కింద పలువురు తమ ద్విచక్ర వాహనాలను పార్క్ చేసి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా ఒక బైక్లో నుంచి పొగలు రావడం ప్రారంభమై, వెంటనే మంటలు ఎగిసిపడ్డాయి. గమనించిన స్థానికులు అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో పక్కనే ఉన్న మరో మూడు బైకులకు కూడా అంటుకుని అవి పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు నీటితో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో నాలుగు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమవగా, వాహన యజమానులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు.

# 90 శాతం వైకల్యం.. అయినా అందని పింఛన్

**ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధురాలి దీనగాథ**

**ఖానాపూర్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ప్రభుత్వం అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు ఆసరా పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని గొప్పగా చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అర్హులు ఇంకా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 90 శాతం వైకల్యం ఉన్నప్పటికీ, తనకు రావలసిన పింఛన్ కోసం ఒక వృద్ధురాలు అధికారుల చుట్టూ తిరుగుతూ కన్నీరుమున్నీరవుతోంది. తమ గోడు వినే వారే లేరని, ఆఫీసుల చుట్టూ తిరిగినా కనీస స్పందన లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్కు చెందిన చొప్పకట్ల(జ్యోతి) రాజమణి (65) పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. గతంలో జరిగిన ఓ ప్రమాదంలో ఆమె నడుముకు తీవ్ర గాయమైంది. దీని వల్ల నడవలేని స్థితికి చేరుకున్న ఆమె, మంచానికే పరిమితమైంది. సహాయం చేసే వారు లేనిదే ఏ చిన్న పని కూడా చేసుకోలేని పరిస్థితి. నిత్యం వీల్చైర్కే పరిమితమై, నరకయాతన అనుభవిస్తోంది. రాజమణి పరిస్థితిని చూసిన వైద్యులు, 2023లో ఆమెకు 90 శాతం వైకల్యంతో కూడిన సర్టిఫికెట్ను జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమె పింఛన్కు అన్ని విధాలా అర్హురాలు. అయినప్పటికీ, ఆమెకు పింఛన్ మంజూరు కావడం లేదు. అధికారులు దరఖాస్తులను పట్టించుకోవడం లేదని ఆమె వాపోతోంది. "నేను బతికి ఉండగానే



పింఛన్ రావాలని కోరుకుంటున్నాను" అంటూ రాజమణి వేడుకుంటోంది. నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి పలుమార్లు లిఖితపూర్వకంగా విన్నవించుకున్నా, 'ప్రజావాణి' లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఖానాపూర్లోని స్థానిక ఆఫీసుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా అధికారుల మనసు కరగడం లేదు. ప్రతిరోజూ మందుల కోసం, కనీస అవసరాల కోసం ఎంతో ఇబ్బంది పడుతున్నాను. నా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.. కనీసం పింఛన్ వస్తే ఆసరాగా ఉంటుందని ఆశించాను. కానీ, అడిగేవారు లేక, పట్టించుకునే వారు లేక అల్లాడిపోతున్నాను" అని ఆమె కన్నీటి పర్యంతమైంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, రాజమణి పరిస్థితిని మానవీయ కోణంలో పరిశీలించి, తక్షణమే ఆమెకు పింఛన్ మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## క్రీడలతో మానసికోల్లాసం

**మంచిర్యాల, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని శ్రీరాం పూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. 25 రోజులు కొనసాగే శిబిరాలను మంగళవారం ప్రగతి స్టేడియంలో జీఎం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత క్రీడా శిక్షణా శిబిరాలను చిన్నారులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. సింగరేణి సంస్థ ప్రతీయేట నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఉద్యోగుల పిల్లలకోసం ఈ సారి ఐదు విభాగాల్లో వేసవి ఉచిత క్రీడా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు పిల్లలు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. శిక్షణ పూర్తిచేసుకున్న బాలబాలికలకు క్రీడా యూనిఫామ్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీ ఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు , డీజీఎం ఎస్. అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డి, డబ్ల్యూ పీ ఎస్ అండ్ జీ ఏ హానరరీ సెక్రటరీ సృజన్ పాల్, స్పోర్ట్స్ సెక్రటరీ అశోక్ పాల్గొన్నారు.

## వేధింపులపై ఫిర్యాదు చేయండి

**మంచిర్యాల, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** పని ప్రదేశాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్స్ను ఆశ్రయించాలని మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్ఐ హైమ కోరారు. మంగళవారం మంచిర్యాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు మహిళలు, పిల్లల భద్రత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మహిళలు, విద్యార్థుల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి పిల్లల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు బాధితులు డయల్ 100 కు లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ (6303923700)కు సమాచారం ఇవ్వాలన్నారు.



# ఆదిలాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత లేదు



ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ఆదిలాబాద్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, ప్రజలకు అవసరమైన మేర నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రుతో కలిసి చమురు కంపెనీల సేల్స్ అధికారులు, బంక్ డీలర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పెట్రోల్, డీజిల్ ఇంధన సరఫరా సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రవాణా ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో పెట్రోల్ బంకుల వద్ద ఇంధన లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా బ్లాక్ మార్కెటింగ్ లేదా కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి నిల్వలను దాచిపెట్టి వినియోగదారులను ఇబ్బంది పెడితే, వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను లేదా పుకార్లను నమ్మి ప్రజలు భయాందోళనకు గురై బంకుల వద్ద రద్దీ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు చమురు కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన గూగుల్ మీట్‌లో, డిపోల నుండి బంకులకు చేరుతున్న సరఫరా తీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నందిని, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు, జిల్లా పెట్రోల్ డీలర్లు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ చలివేంద్రం ప్రారంభం




**జన్నారం, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** నిప్పులు చెరుగుతున్న ఎండలతో ప్రజలు అల్లాడుతుంటే, అటువంటి సమయంలో దాహార్తిని తీర్చేందుకు లయన్స్ క్లబ్ ముందుకొచ్చింది. జన్నారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం స్థానిక ఎస్సై గుర్రం ఉదరు కిరణ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ అంకిత్ సంయుక్తంగా ప్రారంభించారు. గత 16 ఏళ్లుగా ప్రతి వేసవిలోనూ లయన్స్ క్లబ్ క్రమం తప్పకుండా ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తూ వస్తోంది. బ్యాంకుకు వచ్చే కస్టమర్లు, మార్కెట్ (సంత) కోసం వచ్చే ప్రజలు, స్థానికుల దాహాన్ని తీర్చేందుకు ఈసారి కూడా చల్లని మినరల్ వాటర్‌ను అందుబాటులో ఉంచామని వాటర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లయన్ అనుముల రాజన్న తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదరు కిరణ్ మాట్లాడుతూ, అందరూ బాగుండాలి.. అందులో మనం ఉండాలనే నినాదంతో లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సామాజిక బాధ్యతతో క్లబ్ సభ్యులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని, పోలీసు శాఖ తరపున తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. బ్యాంకు మేనేజర్ అంకిత్ సైతం లయన్స్ క్లబ్ సభ్యుల సేవా దృక్పథాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తోట లచ్చన్న, కార్యదర్శి ఎర్ర ప్రవీణ్ కుమార్, కోశాధికారి ప్రేమ్‌సాగర్, జోన్ చైర్పర్సన్ కస్తూరి సతీష్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు శ్రీకాంత్ రెడ్డి, జక్కు భూమేష్, అంజితరావు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు మారుతి రాజు, సైన్ల మల్లేష్, వెలగందుల సురేష్, పవన్ వావిలాల, రాజేందర్ గుండా, సుధాకర్, మిక్కిలినేని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఏరియా స్టోర్‌లో
# బ్యాటరీల దొంగతనం
### నిందితులు అరెస్ట్
### కేసు నమోదైన మూడు రోజుల్లోనే నిందితులను పట్టుకున్న పోలీసులు

**మందమర్రి, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** మందమర్రి సింగరేణి ఏరియా స్టోర్స్‌లో జరిగిన బ్యాటరీల దొంగతనం కేసును పోలీసులు కేవలం మూడు రోజుల్లోనే ఛేదించారు. దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 25 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నట్లు మందమర్రి సీఐ రమేష్ వెల్లడించారు. వివరాలలోకి వెళ్తే.. ఈ నెల 25వ తేదీన శనివారం ఏరియా స్టోర్స్‌లో బ్యాటరీలు మాయమైనట్లు ఫిర్యాదు అందింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మందమర్రి ఎస్సై గోపతి నరేష్ తన సిబ్బందితో కలిసి నార్లాపూర్ గ్రామ సమీపంలోని హైవేపై వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో పోలీసులను చూసి అనుమానస్పదంగా కనిపించడంతో వెంటనే ఆటోను తనిఖీ చేయగా అందులో దొంగిలించిన 25 బ్యాటరీలు లభ్యమయ్యాయి. ఆటోలో ఉన్న ముగ్గురు యువకులను విచారించగా, ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి సమయంలో తామే ఏరియా స్టోర్స్‌లోకి చొరబడి బ్యాటరీలను దొంగిలించినట్లు నేరాన్ని అంగీకరించారు. అరెస్టయిన ముగ్గురు నిందితులు ఇరవై ఏళ్ళ లోపు వారే కావడం గమనార్హం. ధనకుంట్ల మునియప్ప , జన్నె నరేంద్ర, గాజుల శివప్రసాద్ మందమర్రికి చెందిన యువకులు. నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. మూడు రోజుల వ్యవధి సమయంలోనే కేసును ఛేదించి దొంగలను పట్టుకున్న ఎస్ఐ జి. నరేష్‌తో పాటు సిబ్బంది రాకేష్, మహేష్, కృష్ణ, శ్రీనివాస్‌లను సీఐ పర్స రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆస్తుల దొంగతనానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రమేష్ హెచ్చరించారు.

# శాస్త్ర సాంకేతిక ఫలాలు రైతులకు అందినప్పుడే సాగు లాభసాటి





ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, పరిశోధనల ఫలాలు క్షేత్రస్థాయిలో సామాన్య రైతులకు చేరినప్పుడే సాగు లాభసాటిగా మారుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన "ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం - 2026-27" సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించేలా శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తగిన సలహాలు అందించాలని కోరారు. ముఖ్యంగా అకాల వర్షాలు, పురుగుల ఉధృతిని తట్టుకునే వంగడాల గురించి రైతులకు వివరించాలని, 'ల్యాబ్ నుంచి ల్యాండ్ వరకు' అనే నినాదంతో శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి పర్యటనలు పెంచాలని ఆదేశించారు. సాగులో డ్రోన్ల వినియోగం, నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం వంటి సాంకేతిక అంశాలపై రైతులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలు, అంతర పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పని చేసి విత్తన శుద్ధి నుండి పంట కోత వరకు రైతులకు అండగా నిలవాలని, ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం సోయాబీన్ విత్తనోత్పత్తి, సోయాబీన్ చీడ పీడలకు సంబంధించిన అవగాహన కరదీపికను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, పి.జె.టి.ఎస్.ఏ.యు పరిశోధన సంచాలకులు డా. బాల్ రాజ్, విస్తరణ సంచాలకులు యాకాద్రి పాల్గొన్నారు.



# అడవే వీరి జీవనాధారం

'ఆదివాసీల కష్టార్జితం'

■ వేసవిలో అడవి బిడ్డల ఉపాధి ■ వ్యవసాయ పనులు లేని వేళ అటవీ ఉత్పత్తుల సేకరణలో నిమగ్నం ■ తెల్లవారుజాము నుంచే కుటుంబాలతో అడవి బాట
■ ఇప్పపూలు, జీడి గింజల సేకరణతో ఉపాధి ■ కానీ మార్కెట్‌లో ఆశించిన డిమాండ్ లేదు ■ శ్రమకు తగిన ప్రతిఫలం లేక నిరాశలో ఆదివాసీలు..

**నిప్పులు చెరిగే వేసవి ఎండలు సాధారణ ప్రజలను ఇళ్లకే పరిమితం చేస్తుంటే, అడవి బిడ్డలైన ఆదివాసీలకు మాత్రం ఇదే జీవనోపాధి కాలం. వ్యవసాయ పనులు లేని ఈ ఖాళీ సమయంలో, తమ ఆకలిని తీర్చే అడవి తల్లిని నమ్ముకుని కుటుంబమంతా తెల్లవారుజామునే అడవి బాట పడుతున్నారు. అడవిలో ముళ్ల పొదలు, మండుటెండలను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి చెమటోడ్చి, ఇప్పపూలు, జీడి గింజలు, ఇతర అటవీ ఉత్పత్తులను సేకరించడం వారి దినచర్య. అయితే, తమ శ్రమను నమ్ముకొని ఎంతో ఆశగా సేకరించిన ఆ అటవీ సంపదకు మార్కెట్‌లో కనీస ధర లభించకపోవడంతో ఆ ఆదివాసీల ఆశలు అడియాసలవుతున్నాయి. అడవిలో పడే కష్టంతో పోల్చుకుంటే మార్కెట్‌లో దక్కుతున్న ప్రతిఫలం అత్యల్పంగా ఉండటంతో, కష్టార్జితం వృథా అవుతుందనే ఆవేదన అడవి బిడ్డల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోంది.**

**కెరమెరి, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** అటవీ ఉత్పత్తుల సేకరణతో అడవి బిడ్డలు ఉపాధి పొందుతున్నారు. అడవులనే నమ్ముకుని అడవే ఆధారంగా జీవిస్తున్న ఆదివాసీలు తమ సంప్రదాయ అటవీ ఉత్పత్తులను మరవడం లేదు. అడవి తల్లి ఏదో ఒక రూపంలో వారికి ఆసరా కలిగిస్తోంది. ఇప్పపూలు, జీడి గింజలు, తునికాకు, తునికి పండ్లు, మొర్రిపండ్లు, పాల పలుకులు అందిస్తూ వారిని కొంత ఆర్థికంగా బలపడేలా చేస్తోంది. వాటిని సేకరించేందుకు ఆదివాసీలు వేకువ జామునే నిద్ర లేచి పిల్లా పాప లతో కలిసి అడవి బాట పడుతున్నారు. జిల్లాలోని కెరమెరి, జైనూరు, సిర్పూర్ (యూ), లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, సిర్పూర్(టి), పెంచికలపేట, బెజ్జూరు అడవుల్లో అటవీ ఉత్పత్తులు లభిస్తున్నాయి. ముఖ్యంగా కెరమెరి మండలంలో అధికంగా అడవులు ఉండడం వల్ల సాకడ, సాంగ్వీ, కొప్పుగూడ, పిట్టగూడ, కేలి(కె), లెండిగూడ, మెట్ట పిప్పిరి, మోడి, చాల్‌బాడి, జోడేఘాట్, పాట్నాపూర్ తదితర గ్రామాల ఆదివాసీలు తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు ఇప్పపూలు, జీడి గింజలు సేకరించడంలో నిగమ్నమవుతున్నారు. మరి కొద్ది రోజుల్లో తునికాకు సేకరణ కూడా ప్రారంభం కానుంది.

### వేసవిలో ఆసరాగా..

వ్యవసాయ పనులు లేని సమయంలో వేసవిలో అటవీ ఉత్పత్తులు ఆదివాసీలు పొట్టపోసుకునేం దుకు ఆసరాగా మారుతున్నాయి. వేసవి కాలలో అడవిలో లభించే పండ్లలో జీడి పండు ఒకటి. ప్రస్తు తం ఆదివాసీ మహి ళలు ఉదయం నుంచి సాయం త్రం వరకు అడవిలో జీడిపండ్లు సేకరణలో తలమునకలయ్యారు. చెట్లు చవరన కొమ్ములపై జీడి గింజ, దానిక ఆనుకుని ఉన్న కాయ కాసిన కొద్ది రోజులకు పసుపు రంగులోకి పండుగా మారుతుంది. వాటిని వెదురు కంకతో తెంపుతారు. నల్లగా ఉన్న గింజల నుంచి జాగ్రత్తగా పండును తుంచి ఆరబెట్టి తింటారు. అప్పటికప్పుడు ఇనాలంటే నిప్పుల్లో కాల్చి చల్లార్చిన తరువాత తింటే ఎంత రుచిగా ఉంటుంది. నల్లగా ఏర్పడిన జీడిని మార్కెట్‌లో విక్రయిస్తారు. జీడి గింజలు కిలోరూ.30కి కొనుగోలు చేస్తున్నారు.

### ఆర్థికంగా వెసులుబాటు..

వేసవి కాలంలో వచ్చిందంటే గిరిజనులకు పండు గే. ఈ కాలంలో ఇప్పపూలు విరివిగా లభి స్తాయి. వేకువ జామునే అడవికి వెళ్లిన ఆదివాసులు ప్పపూల చెట్టుకింద గంటల తరబడి కూర్చుని వాటిని బుట్టలో ఏరుతారు. అనంతరం పనులను ఇంటికి తీసుకు వచ్చి ఎండలో ఆరబెట్టి మార్కెట్‌లో విక్రయిస్తారు. ప్రస్తుతం అత్యధిక గ్రామాల్లో ఏ ఇంటికి వెళ్లినా ఇప్పపూలు ఆరబెట్టిన దృశ్యాలు మనకు కనిపిస్తాయి. కొందరు వీటిని విక్రయించి ఆర్థికంగా లాభపడు తుంటే, మరికొందరు వంట చేసుకుని ఆరగిస్తారు. కానీ ఇంత కష్ట పడి సేకరించిన ఇప్పపూలకు మార్కె ట్‌లో మాత్రం ఆశించినంత డిమాండ్ లేదు. జీసీసీ ఆధ్వర్యంలో గతంలో కిలోకు రూ. 20 చొప్పున కొను గోలు చేశారు. ఈ ఏడాది కిలోకు రూ.30 చొప్పున విక్రయిస్తున్నామని చెబుతున్నారు. ఎంతో కష్ట పడి సేకరించిన ఇప్పపూలకు ఆశించిన ధర లేక పోవడం పై ఆదివాసీలు అసంతృప్తితో ఉన్నారు.





### జొన్నల కొనుగోలు

## సెంటర్లను పెంచండి

**బోథ్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** జొన్న పంట దిగుబడి అధికంగా ఉన్నందున నియోజకవర్గంలో జొన్న పంట కొనుగోలు సెంటర్లను పెంచాలని బోత్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం ఆదిలాబాద్ లో కలెక్టర్. రాజర్షిష ను కలిసి ఈ విషయమై వినోద్ పత్రం ఇవ్వడం జరిగింది. బోథ్‌తో పాటు సోనాల, దన్నూర్ బి, మరలపెల్లి, పొచ్చర, బజార్హత్నూర్, దేగామ, ఈచ్చోడ, సిరికొండ, నేరడిగొండ, వాంకిడిలలో నూతనంగా సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు మండలంలో కనీసం రెండు సెంటర్లను ఏర్పాటు చేసినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పశువుల చంటి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మాజీ ఏఎంసి డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్ సీనియర్ నాయకులు పన్నాల సమందర్ రెడ్డి కుమ్మరి పోశెట్టి తదితరులున్నారు.

### వడదెబ్బ నివారణకు

## జాగ్రత్తలు పాటించాలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** రోజురోజుకూ ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ కార్మికులు వడదెబ్బ నుంచి రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆకాష్ సూచించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ గజానంద్, వైస్ చైర్మన్ అహ్మద్లతో కలిసి కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు రోజూ తగినంత నీరు తాగాలని, సాధ్యమైనంత వరకు నీడలో ఉండి పనులు నిర్వహించాలని సూచించారు. ఎండల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కమిషనర్ గజానంద్ తెలిపారు. ఈ క్రమంలో ఆర్ఆర్ కాలనీ, గోడవెల్లి ప్రాంతాల్లో ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఇంటి పన్నును ఈ నెల 30లోపు చెల్లించిన వారికి 5 శాతం రాయితీ లభిస్తుందని, ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు స్వప్నారాణి, భార్గవి, నాగుబాయి, లక్ష్మీ, సలాం పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి అజయ్ పథకం

## పనులను వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**





**మంచిర్యాల, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ప్రధానమంత్రి అజయ్ పథకం క్రింద పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండలం చౌటుపల్లిలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పారిశుధ్య పనులు, నర్సరీ, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పనులు పరిశీలించి ప్రధానమంత్రి అజయ్ పథకం క్రింద ప్రతిపాదించిన సి సి మురుగు కాలువలు, కల్వర్టులు, త్రాగునీటి పైప్ లైన్ల కొరకు గుర్తించిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"లో భాగంగా పారిశుద్ధ్యం, వడ్ల కొనుగోలు, త్రాగునీటి సరఫరా, నూతన పింఛన్లు, రేషన్ బియ్యం పంపిణీ, మురుగు కాలువల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, బెల్లంపల్లి మండల పరిషత్ ఉన్న అభివృద్ధి అధికారి, తాండూర్ మండల పంచాయతీ అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో ఫెయిలైతే నిరాశ వద్దు



- నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన జిల్లా కలెక్టర్
- సోఫీనగర్ కేజీబీవీలో అనుత్తీర్ణులైన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిర సందర్శన..

**నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** ఇంటర్మీడియట్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం సోఫీనగర్ కేజీబీవీలో ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పరీక్షల్లో ఫెయిల్ కావడం జీవితంలో అంతిమం కాదని, భయాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. పలు సబ్జెక్టులకు సంబంధించిన మెలుకువలను విద్యార్థులకు వివరించిన కలెక్టర్, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆచరణాత్మక బోధన అందిస్తే





విద్యార్థుల్లో విషయ అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, మండల విద్యాధికారి సిద్ధి పద్మ, కేజీబివి ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** జిల్లాలో నీట్ పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి నీట్ పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రంలోనికి నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థిని పరిశీలించి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పాలనా విభాగం నుండి ఒక నోడల్ అధికారి, పోలీసు శాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి,



ఓఆర్ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన పరీక్ష కేంద్రాల ఏర్పాటును నిబంధనల ప్రకారం చేపట్టాలని, దివ్యాంగ అభ్యర్థుల కొరకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా : జన్నారం పోలీసుల అవగాహన



**జన్నారం, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** జన్నారం మండల కేంద్రంలో మంగళవారం పోలీసులు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై ఉదరు కిరణ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల దుష్పరిణామాలు, పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల యువతకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ.. యువత గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఒకసారి మత్తుకు బానిసలైతే ప్రాణాపాయం కలగడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు. ముఖ్యంగా బ్యాంక్ అధికారులమని చెప్పుకుంటూ అపరిచితులు ఫోన్ చేసి, మీ ఖాతాకు సంబంధించిన ఓటీపీ (ర్యూ) అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదని హెచ్చరించారు. అలాగే, సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని, అలా చేస్తే బ్యాంక్ ఖాతాల్లోని డబ్బులు క్షణాల్లో మాయమయ్యే ప్రమాదం ఉందని వివరించారు.

# ప్రకృతిలో దాగుడుమూతలు.. కంటికి చిక్కని వింత పక్షి!

- కవ్వాల్ అడవిలో 'నైట్ జార్' పక్షి అద్భుతమైన మభ్యపెట్టే కళ
- శత్రువులను బురిడీ కొట్టించడంలో ఈ పక్షిది ప్రత్యేక శైలి
- తాళ్లపేట ఎఫ్ఆర్‌వో సుష్మ కెమెరాలో బంధించిన దృశ్యం

**జన్నారం, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** అడవిలో ఒక్కోసారి మనం చూస్తున్నది నిజమా లేక భ్రమనా అనిపిస్తుంది. నేల మీద ఉన్న రాళ్లు, మట్టి పెళ్లల మధ్య ఒక జీవం ఒదిగి ఉంటుంది. అది పక్షి అని చెబితే తప్ప ఎవరూ నమ్మలేరు. అంతలా అది పరిసరాలతో కలిసిపోయింది. శత్రువుల నుంచి రక్షించుకునేందుకు ప్రకృతి ప్రసాదించిన 'మభ్యపెట్టే కళ'కు నిలువెత్తు నిదర్శనమే ఈ చిత్రం.

### అద్భుతమైన మభ్యపెట్టే కళ..

వన్యప్రాణులు తమ శత్రువుల బారి నుంచి ప్రాణాలను కాపాడుకోవడానికి అనుసరించే అత్యద్భుతమైన వ్యూహమే 'క్రిప్టిక కలరేషన్'. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ రిజర్వ్ ఫారెస్టు పరిధిలోని తాళ్లపేట రేంజ్‌లో ఇలాంటి అద్భుత దృశ్యమే కనిపించింది. అటవీశాఖకు చెందిన తాళ్లపేట ఎఫ్ఆర్వో సుష్మ ఈ అరుదైన 'నైట్ జార్' పక్షిని తన కెమెరాలో బంధించారు. ఈ ఫోటోను క్షుణ్ణంగా పరిశీలిస్తే, పక్షి ఎక్కడుందో కనిపెట్టడం కష్టమే. ఈ పక్షి తన ఉనికిని చాటుకోకుండా పరిసరాలతో కలిసిపోవడానికి మూడు ప్రధాన మార్గాలను అనుసరిస్తుంది. పరిసరాల ఎంపిక: తన శరీర రంగుకు సరిగ్గా సరిపోయే మట్టి, రాళ్లను ఇది నివాసంగా ఎంచుకుంటుంది. శత్రువుల అలికిడి వినగానే ఏమాత్రం కదలకుండా, శ్వాస కూడా తీసుకోనంత నిశ్చలంగా శిలలా మారిపోతుంది. తన నీడ నేలపై పడకుండా చదునుగా పడుకోవడం, ఈకలపై ఉన్న రంగుల మచ్చలు పక్కన ఉన్న రాళ్లను పోలి ఉండటం ఈ పక్షి ప్రత్యేకత. కళ్లు తెరిచి ఉంటే వెలుతురుకు మెరుస్తాయి కాబట్టి, సగం కళ్లు మూసుకుని పరిసరాలను గమనిస్తుంది. శత్రువులను బురిడీ కొట్టించడంలో పక్షులు అనుసరించే ఈ సహజాతమైన నైపుణ్యం చూస్తుంటే ఆశ్చర్యం కలగక మానదు. ప్రకృతిలో ప్రతి జీవి మనుగడ సాగించేందుకు సిద్ధం చేసుకునే ఈ అద్భుతమైన 'దాగుడుమూతలు' విజ్ఞాన శాస్త్రవేత్తలకు ఎప్పుడూ ఆసక్తికరమే!





## సబ్సిడి పేరుతో
# అన్నదాతలకు టోపీ

- ఘరానా మోసగాడి అరెస్ట్
- రాయితీ ఇప్పిస్తామంటూ రైతుల నుంచి లక్షల వసూలు
- మూడు జిల్లాల్లో కేసులు
- ఎనిమిది నెలలుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడిపై ఉట్నూర్ పోలీసుల పంజా

**ఉట్నూర్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):** వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ ఇప్పిస్తామని నమ్మించి, రైతుల వద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన ఓ ఘరానా మోసగాడిని ఉట్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఉట్నూర్ సీఐ మడావి ప్రసాద్ వివరాలను వెల్లడించారు. బెల్లంపల్లి మండలం, చంద్రవెల్లి గ్రామానికి చెందిన కామెర చంద్రమౌళి (34) తాను మంచిర్యాలలోని ఓ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలో మేనేజర్‌నని రైతులను నమ్మించాడు. 'భారత్ కిషన్ వెల్ఫేర్ ఫౌండేషన్' ద్వారా ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలను 50 శాతం సబ్సిడీపై ఇప్పిస్తానని ప్రచారం చేశాడు. ఈ మాటలు నమ్మిన రైతులు అతనికి భారీ మొత్తంలో డబ్బులు చెల్లించారు. సబ్సిడీ ప్రక్రియ పూర్తవ్వడానికి కనీసం 100 రోజులు పడుతుందని చెప్పి, వారిని నమ్మించి కాలయాపన చేస్తూ వచ్చాడు. రాజమౌళి ట్రాక్టర్ కోసం రూ.4 లక్షలు, డాక్యుమెంట్ చార్జీల పేరుతో రూ.36 వేలు, బోర్లకుంట రాజన్న (గంగన్నపేట): ట్రాక్టర్ కోసం రూ.4.25 లక్షలు, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి (దంతనపల్లి): గడ్డి కట్టల యంత్రం కోసం రూ.1.70 లక్షలు, కొమ్ముల సందీప్ రెడ్డి (దంతనపల్లి): గడ్డి కట్టింగ్ మిషన్ కోసం రూ.1.70 లక్షలు వసూలు చేశాడు. నిందితుడు గత ఎనిమిది నెలలుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అయితే, నమ్మదగిన సమాచారం మేరకు ఉట్నూర్ వినాయక చౌక్ వద్ద నిందితుడు సంచరిస్తుండగా, ఉట్నూర్ ఎస్సై జి. విజయ్, పోలీస్ సిబ్బంది భూపతి, నరేష్, తానాజీలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడిపై మంచిర్యాల, జగిత్యాల మరియు భూపాలపల్లి జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో గతంలోనే కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. అమాయక రైతులను ఇలాంటి మోసగాళ్లు ఆశ చూపి నిలువునా ముంచుతారని, ఏదైనా ప్రభుత్వ పథకం కావాలంటే అధికారులను సంప్రదించాలన్నారు.

## ఫుల్ జోష్‌లో చిరు..



అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని.. త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి - బాబీ కాంబినేషన్‌లో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తో పాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.



## ప్రభాస్ సరికొత్త లుక్!



కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం మూడు సినిమాలతో సెట్స్‌పై బిజీగా ఉన్నారు. వాటిలో 'కల్కి 2898ఏడీ' సీక్వెల్ కూడా ఉంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వైజయంతి మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ 'కల్కి 2' గత కొన్నాళ్లుగా హైదరాబాద్‌లోని ఓ భారీ సెట్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్ర కొత్త షెడ్యూల్ మే తొలివారం నుంచి మొదలు కానుందని తెలిసింది. అందులో ప్రభాస్ కూడా పాలుపంచుకోనున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ చిత్ర తొలి భాగంలో కర్ణ, భైరవగా రెండు పాత్రల్లో అలరించారు. ఇప్పుడీ రెండో భాగంలో వాటితో పాటే మరో కొత్త లుక్‌లోనూ తను ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరచనున్నారని సమాచారం. మహాభారతంతో ముడిపడిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అశ్వత్థామగా అమితాబ్, సుప్రీం యాస్కిన్‌గా కమల్ అలరించనున్నారు. ఈ సినిమాకి సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## రైతుల సమస్యలతో 'ది ఇండియా స్టోరీ'

సామాజిక ఇతివృత్తంతో రూపొందిన 'ది ఇండియా స్టోరీ' చిత్రం జూలై 24న థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. కాజల్ అగర్వాల్, శ్రేయస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ నిర్మించగా, చెట్టన్ డీకే దర్శకత్వం వహించారు. ఈ సినిమా ప్రధానంగా వ్యవసాయంలో వాడే హానికరమైన పురుగుమందుల వల్ల రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో సాగుతుంది. కంపెనీల నిర్లక్ష్యం వల్ల జరుగుతున్న నష్టాలను ఎండగట్టే ధైర్యవంతమైన న్యాయవాది పాత్రలో కాజల్ అగర్వాల్ కనిపిస్తుండగా, శ్రేయస్ తల్పడే, మనీష్ వాధ్వా కీలక పాత్రలు పోషించారు.కేవలం వినోదం మాత్రమే కాకుండా, సమాజంలో అవగాహన పెంచే లక్ష్యంతో వాస్తవికతకు దగ్గరగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పెళ్లి తర్వాత తన వేగం తగ్గించినా, అటు వ్యాపారాలు చూసుకుంటూనే ఇటు సామాజిక బాధ్యత గల పాత్రలతో కాజల్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. బలమైన కథ, భావోద్వేగాలతో వస్తున్న ఈ చిత్రం సమాజంలో చర్చకు దారితీస్తుందని చిత్ర బృందం భావిస్తోంది.







# ప్రజా సంక్షేమం, వసతుల కల్పనలో దూకుడు

- అభివృద్ధి బాటలో భీమారం
- రూ.4.40 కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన
- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత కార్మిశాఖ మంత్రి గడ్డం వివేకానంద
- ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య కేంద్రాలు, విద్యాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధుల కేటాయింపు
- జిల్లా కలెక్టర్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి

**భీమారం, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):**
ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4 కోట్ల 40 లక్షల రూపాయలతో గెర్రెగూడెం నుండి నర్సింగాపూర్ మీదుగా కాజిపల్లి వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు కాంట్రాక్టర్ ద్వారా ఇండ్లు నిర్మించేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సంబంధించి బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా డి ఎంఎస్‌టి, సిఎస్ఆర్, సిఆర్ఆర్ నిధుల ద్వారా గోత్రాల వాడకు1కోటి 60 లక్షల రూపాయలు, దాంపూర్ గ్రామానికి 38 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్ వెల్స్ మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలో 19 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారులకు మరిన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భీమారం మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో రహదారుల నిర్మాణానికి సంబంధించి తెలిపారు. మండలంలో చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వసతి గృహం, అదనపు తరగతి గదులు, గ్రంథాలయాల ఏర్పాటుతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలలో చేపట్టిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ కనెక్షన్ మంజూరులో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దాంపూర్ గ్రామంలో 15 ఇండ్లు పూర్తి చేయబడ్డాయని, 38 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉండగా 72 ఇండ్ల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమీపంలోని ఇసుక రీచ్ నుండి ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ కార్డులు అర్హత గలవారికి అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు**




**నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):**
పెట్రోల్, డీజిల్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై సంబంధిత అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల వివరాలు, రోజువారీగా పెట్రోల్, డీజిల్ అమ్మకాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తప్పనిసరిగా వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్, మిగిలిన స్టాక్ వివరాలు డైలీ స్టాక్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎవరికి కూడా అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ ఇవ్వరాదన్నారు. పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా, నిల్వ చేయకూడదన్నారు. కృత్రిమ కొరత సృష్టించరాదని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచాలన్నారు. జిల్లా ప్రజల అవసరాలను మేరకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్, ఏఎస్పీలు అజ్మీరా సంకేత్ కుమార్, సాయి కిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిఎంహెచ్ఓ రాజేందర్, బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా యువరాజ్ మార్మట్

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):**
జిల్లాకు నూతనంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా నియమితులైన యువరాజ్ మార్మట్ మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ హరితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన తన చాంబర్లో అదనపు కలెక్టర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యువరాజ్ మార్మట్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. డీపీఆర్‌వో సంపత్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ పాల్గొని నూతన అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్మల్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

**నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రభాత సమాచారం):**
జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రాను పలువురు అధికారులు, మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్‌ను, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, పలువురు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కలు, పుష్ప గుచ్ఛాలు అందించారు. శాలువాలతో సన్మానించారు. తమని తాము కలెక్టర్‌కు పరిచయం చేసుకొని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



